




జాయింట్ కలెక్టర్‌గా రాజేంద్రన్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వే, స్వామిత్వ ,గహ నిర్మాణాల లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని నూతన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో ప్రభుత్వం కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేయడానికి చర్యలు తీసు కుంటా మని చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ గా పనిచేసి నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా ఇక్కడికి రావడం సంతోషంగా ఉంద న్నారు. ఆదర్శ్ రాజేంద్రన్ కేరళలోని కాలికట్ క్యాలికట్ ప్రాంతానికి చెందినవారు. 2020 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందినవారు. తొలుత కలెక్టర్ హరి నారాయణన్ ను జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేంద్రన్

పెన్షనర్ల ఆగ్రహానికి గురికావొద్దు..

ప్రభుత్వానికి మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం హెచ్చరిక

ప్రజాశక్తి-నెల్లూరు : పెన్షనర్లను సమస్యలను గుర్తించి వారి న్యాయమైన కోర్కెలను ఎన్నికల కోడ్ వచ్చేలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని మాజీ ఎంఎల్‌సి విటపు బాల సుబ్రహ్మణ్యం హెచ్చరిం చారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెన్షనర్లు ప్రభుత్వాన్ని కోరుతున్న సమస్యలు కొత్తవేమి కాదన్నారు. పెన్షనర్లకు ప్రభుత్వాలు ఇస్తున్న విధంగా డిఎలుచ అరియర్స్ చెల్లించాలన్నారు. పెన్షనర్లకు ఇచ్చిన కార్డుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఆ కార్డులు తీసుకొని వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్ళిన వారికి నికరంగా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.2లక్షలతో ప్రస్తుతం ఎటువంటి వైద్యం పెన్షనర్లు పొందగలరని, ఆ మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో రూ.25 లక్షల వరకు చికిత్సలు పొందే విధంగా మార్పులు చేసినప్పుడు పెన్షనర్లకు రూ.5లక్షలకు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కమిటీ అధ్యక్షులు ఎస్ఎం గౌస్‌పీర్ అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి.బాబురెడ్డి మాటా డుతూ ప్రభుత్వానికి ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై సానుకూల దృక్పదం లేదన్నారు. పెన్షనర్లు చేస్తున్న ధర్నా కార్యక్రమాని ఎన్‌జిఓ జిల్లా కమిటీ హాజరై తమ సంఘీభావం తెలియజేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి హాజరై పెన్షనర్ల సమస్యలను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ మాల్యాద్రి, కె.కోటేశ్వరరావు, బి.సుధాకర్, శ్రీమణిప్రసాద్, వి.వీరేంద్రనాథ్, డి.గోపాల్, ఎన్ శ్రీనాద్, జె. హాజరత్తయ్య, జి.కామయ్య , ఎన్‌జిఓ సంఘం నేతలు, అమరావతి జెఎసి నాయ కులు పెంచలరావు, హాజరత్తు, యుటిఎఫ్ నాయ కులు బాలరాగయ్య, రాజమన్నార్ ఉన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసురబమణ్యం



ధర్నా చేస్తున్న సిబ్బంది

జిజిహెచ్‌లో సెక్యూరిటీ సిబ్బందిపై దాడి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణంలోని ప్రసూతి విభాగం వద్ద విధి నిర్వహణలో ఉన్న సెక్యూరిటీ సూపర్‌వైజర్‌పై ఓ స్టాఫ్‌నర్స్ భర్త దాడికి పాల్పడ్డాడు. సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రసూతి విభాగం వద్దకు వచ్చిన స్టాఫ్‌నర్స్ భర్త తన ద్విచక్ర వాహనాన్ని అడ్డంగా నిలిపి ఉండటాన్ని గుర్తించిన సెక్యూరిటీ సూపర్‌వైజర్ వాహనాన్ని అక్కడ నుంచి తీసివేయాలని చెప్పాడు. ఇద్దరి మధ్య మాటా మాట పెరిగి సెక్యూరిటీ సూపర్‌వైజర్‌పై చేజేసుకొనే వరకు పోయింది. ఈ క్రమంలో గాయపడిన సెక్యూరిటీ సూపర్ వైజర్ తన సహచర సిబ్బందితో కలిసి జిజిహెచ్ ఎదుట ఆందోళన చేపట్టాడు. అదే సమయంలో పోలీసు స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశారు. ఇటీవల కాలంలో జిజిహెచ్‌లో సెక్యూరిటీ సిబ్బందిపై దాడులు పెరిగిపోయాయని, తమకు రక్షణ కల్పిం చాలంటూ జిజిహెచ్ ఎదుట ఆందోళన చేపట్టారు.

పారదర్శకంగా కులగణన సర్వే చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణ సర్వే పారదర్శకంగా జరగాలని, మరొక రెండు నెలలు ఈ సర్వేను పొడిగించాలని బిసి సంఘం నాయకులు బెల్లంకొండ చిన్నయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం నూతన జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కో మారి వేణు, ఆరంభా చంద్రశేఖర్, పల్లవ వెంకటరత్నం రాపూరు విజయలక్ష్మి పాల్గొన్నారు

బాబు కాళ్లుపట్టుకుంది మరచిపోయారా..!

మాజీ మంత్రి 'సోమిరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కాళ్లుపట్టుకొని ప్రాధేయపడిన కాకాణి ఆయన్నే చర్చకు పిలవడమేమిటని, మాజీ మంత్రి. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాయలంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రా కదలిరా' సభ విజయవంతమైతే కాకాణికి జనం కనిపించలేదా, కంటి చూపు మందగించిందా అన్నారు. షెడ్యూల్ సమయం కంటే 1.15 గంటలు ఆలస్యంగా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రారంభించినా సభ బ్రహ్మాండంగా సాగిందన్నారు. మండుటెండ లోనూ ప్రజలు మూడు గంటల పాటు ఆయన ప్రసంగం వినేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. జగనన్న సమావేశాలు ప్రత్యేకంతో ప్రజలతో నిర్వహించే సభలు కాదని, వలంటీర్ల, సచివాలయ సిబ్బంది పాల్గొనేవారన్నారు. కాకాణికి ఈ మధ్య కంటిచూపు సమస్యతో ఇబ్బంది పడుతు న్నార న్నారు. . కంటి ఆపరేషన్ చేయిం చుకోకుండా సభలో జనమే లేవంటున్నారన్నారు. " నాకిచ్చిన కోటి రూపాయలు లెక్కపెట్టలేక ఇబ్బంది పడుతున్నా. నీ కరోనా హౌస్‌లో లేటెస్ట్ తెచ్చిన కౌంటింగ్ మిషన్‌ను పంపుతావా. నువ్వు చెప్పిన రూ.కోటి లెక్కపెట్టి నీకే పంపించేస్తా " అన్నారు. మీ ఊరు దాటి వ్యవసాయ రంగంపై ఒక్క సమీక్ష నిర్వహించిన పాపానపోని నీవు చంద్రబాబు నాయుడిని చర్చకు పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. కాకాణి మంత్రిగా వచ్చిన తర్వాతే వ్యవసాయ శాఖ మూతపడిందన్నారు. ఏనాడైనా సర్వేపల్లిని దాటి పక్క నియోజకవర్గానికి, పొరుగు జిల్లాకు పోయావా అని అన్నారు. కరువు, వరదలు, భారీవర్షాలతో నష్టపోయిన రైతులను ఒక్క రోజైనా పలకరిం చావా, వారి కష్టనష్టాలు తెలుసు కున్నావా అని ప్రశ్నించారు. కాకాణి చివరిగా కల్తీ మద్యం కేసులో బయటకు రాలేదని, నకిలీ డాక్యుమెంట్ల కేసులో తప్పిం చుకోలేదని. అన్ని కేసుల్లో జైలుకు వెళ్లాల్సిం దేనన్నారు. మరోసారి పొరపాటున కాకాణి ఎమ్మెల్యేగా గెలిస్తే సర్వేపల్లిని అమ్మేస్తాడనే విషయాన్ని ప్రజలు ఇప్పటికే గ్రహించారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు వెల్లువలా సాగుతున్నాయని, నేను గత పది రోజులుగా సర్వేపల్లిలో ఏ గ్రామానికి వెళ్లినా స్వచ్ఛ ందంగా టీడీపీలో చేరేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ముందుకొస్తున్నారని తెలిపారు.



మీడియాతో మాట్లాతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

భద్రతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ముత్తుకూరు

రహదారి భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదానీ కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్ బాబు వెల్లడించారు. సోమవారం 35వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పోర్ట్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రహదారి పై ప్రయాణం సాగించేటప్పుడు భద్రతా చర్యల తప్పక తీసుకోవాలని సూచించారు. కార్మికులు ఉద్యోగులతో భద్రతా చర్యలు పాటిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రహదారి సిగ్నల్స్‌ను తప్పక పాటించాలన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సల్లో భాగంగా పోర్ట్‌లో ర్యాలీ నిర్వహించి భద్రతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా నేటి నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకు పోర్టులో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సెక్యూరిటీ వెంకటేష్ భాస్కరన్, రామకృష్ణ, మనోహర్ బాబు, గంగా సతీష్, వేణుగోపాలరెడ్డి, పోన్నీవలన్, కెప్టెన్ సాహూ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

2న అంగళ్ల నిర్వహణకు వేలం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

జిల్లాలోని వలేటివారిపాలెం మండలం, అయ్యవారిపల్లి పంచాయతి, మాల కొండలో ఉన్న శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకూ భక్తులు సమర్పించే తలనీలాలు, కొబ్బరి చిప్పలు, పార్కింగ్ రుసుం, అంగళ్ల నిర్వహణకు ఫిబ్రవరి 2న వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

న్యాయవాదుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోర్టు వద్ద న్యాయవాదులు సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టానికి వ్యతిరేకంగా ఈ దీక్షలు ప్రారంభించారు. ప్రజలకు తీవ్ర అన్యాయం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఇప్పటికే న్యాయవాదులు కోర్టులను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. దీంతోపాటు ఫిబ్రవరి 7వ తేదీ వరకు న్యాయవాదుల సంఘం రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించింది. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం మల్లికార్జునరావు ,కార్యదర్శి ఎస్ పవన్ కుమార్ ,న్యాయవాదులు బెజవాడ కష్ణయ్య చౌదరి, కే రాజశేఖర్ రెడ్డి,కెవి లక్ష్మినారాయణ,పి బాస్కరరావు,సిహెచ్ నాగేంద్ర శర్మ,కొటయ్య,బి వెంకటేశ్వర్లు,ఎం కిషోర్,ఎం అయప్ప యన్ అనతపద్మ నాభరావు,కె హరి కోటేశ్వరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎం మల్లికార్జునరావు

జూదరులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో రోజురోజుకు సింగిల్ నెంబర్‌ల జూదం పెరిగిపోతుందని, ఈ జూదం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర నాయకులు ఆర్ శ్రీని వాసులు నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన నగర డిఎస్‌పి కార్యాలయంలో కలిసి ఈ సింగిల్ నెంబర్ల జూదం వల్ల యువత తమ జీవితాలను నాశం చేసుకుంటుందన్నారు. పేదల పాలిట శాపం గా సింగిల్ నెంబర్లు ఆట మారిం దన్నారు. పలు ప్రాంతాల్లో సింగల్ నెంబర్లలో జూదం జరుగుతుందని యువతతో పాటు రోజువారి కూలీలు వ్యసనపరులుగా మారుతున్నారని పోలీస్ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్‌ఎ మాను గుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 6 కోట్లతో జీర్ణోద్ధరణ జరిగింది. ఆలయం ముందు రూ. 4 కోట్లతో నిర్మించే అనివేటి మండపానికి దాతలు తమ వంతు సహకారాలు అందజేస్తున్నారు. సోమవారం కంకణాల వెంకయ్య భార్య కీర్తిశేషులు విజయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కంకణాల నారాయణ భార్య అఖిల రూ. 25116 విరాళాన్నిఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు,తల్లపనేని వెంకటేశ్వర్లు, తల్లపునేని వెంకటేశ్వర్లు ఉన్నారు.




టిడిపిలో చేరిన కొండయ్య

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో 9వ వార్డు ఆది ఆంధ్ర కాలనీకి చెందిన వైసిపి నాయకుడు గోచిపాతల కొండయ్య టిడిపిలో సోమవారం చేరారు. పార్టీ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. కల్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు నుంచి మాచవరం వెళ్లే రహదారిలో మాచవరానికి ప్రయాణం చేస్తున్న ఓ వ్యక్తి దగ్గర అక్రమంగా తరలిస్తున్న 49 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసు కున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు. సోమవారం గుడ్లూరులో కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లు అక్రమంగా మాచవరం గ్రామానికి తీసుకు పోతు న్నట్లుగా సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించి పట్టుకొని పోలీసులు తెలిపారు.



'జగనన్నకు చెబుదాం' అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : 'స్పందన' అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసు కోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరిం చడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, గహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాం జనేయులు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ కష్ణ మోహన్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్రావు, ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ హైనా సుజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డి.సి.హ్.స్ రమేష్ నాథ్,ఆరోగ్య శ్రీ కో ఆర్డినెటర్ చంద్రశేఖర్ ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎస్‌పి కార్యాలయంలో..

ఎస్‌పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి బాధితుల నుంచి 80 ఫిర్యాదులు స్వీకరించామని అడిషినల్ ఎస్‌పి సౌజన్య తెలిపారు. స్పందన కార్యక్రమానికి హాజరైన ఆమె మీడియాతో మాట్లాడుతూ యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలను మభ్యపెట్టి వారి వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని బెదిరింపులకు గురిచేస్తూ బ్లాక్ మెయిల్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు చేశారు. హత్య, అనుమానాస్పద, మిస్సింగ్ వంటి తీవ్రమైన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను చేధించి, బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. స్పందనలో భూ, ఆస్థి వివాదాలు, ఉద్యోగాలు, వద్ద తల్లిదండ్రులు వేధింపులు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్ మెయిల్, మహిళా సమస్యలు, కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు సమస్యల ఫిర్యాదులు స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు హాజరైయ్యారు.



ఎస్‌పి కార్యాలయంలో..



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు


31, ఫిబ్రవరి 1 తేదీల్లో

భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో 'నిజం గెలవాలి' కార్యక్రమం భాగంగా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రెండు రోజులపాటు పర్యటించనున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం నాగేశ్వరరావు ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. 53 రోజులపాటు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా నిర్బంధించి వేధింపులకు గురిచేయడంతో అనేకమంది గుండెలు ఆగి మృతిచెం దారన్నారు. కందుకూరు నియోజకవర్గం లోనూ ఐదుగురు మృతిచెం దారన్నారు. వారి కుటుంబాలను పరామర్శించేందుకు భువనేశ్వరి ఈనెల 31 తో పాటు ఫిబ్రవరి ఒకటో తేదీన కందుకూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.. కందుకూరు నియోజకవర్గంలో ఓట్లు తొలగింపులు చేర్పులు కార్యక్రమాన్ని అక్రమం మార్గంలో వైసిపి చేస్తుందని చెప్పారు. ఈనెల 12వ తేదీతో ఓటరు జాబితా తయారీ విషయం ముగిసిందన్నారు. అయితే లింగసముద్రం మండలం చిన్నపనిలో 49 మంది ఓట్లు తొలగించడానికి ఫారం7 దాఖలు చేశారన్నారు. గుడ్లూరు మండలం పొట్లూరు గ్రామానికి చెందిన యాసిన్ అనే వ్యక్తి 49 ఓట్లకు 7 ఫారం దాఖలు చేశారన్నారు. ఆ గ్రామంతో ఎలాంటి సంబంధం యాసిన్‌కి లేదని నాగేశ్వరావు చెప్పారు. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి కార్యాలయంలో యాసిన్ గతంలో పని చేశాడని తెలిపారు. యాసిన్ చర్యలపై క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ని కోరు తున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. టిడిపి నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ సలాం ,షేక్ రఫీ, దామా మల్లేశ్వరరావు,మచ్చు శ్రీను ఉన్నారు.

టిడిపిలో 25 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి -పొదలకూరు : పూర్వపు తహశీల్దార్ తలపుల స్వాతి, ఐ.ఎస్ ప్రసాద్ కు పట్టిన గతే భూ పంపిణీలో అక్రమాలు చేస్తున్న పొదలకూరు ప్రస్తుత తహసిల్దార్ వీర వసంతరావుకు పడుతుందని మాజీ మంత్రి , టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని అమ్మవారిపాలెంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామస్తులు సోమిరెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అనంతరం పార్టీలో చేరిన కొమ్మి వెంకటేశ్వర నాయుడు, రమేష్ నాయుడు, పెంచలనాయుడు ,వడ్లమూడి. వెంకటేశ్వర్లు నాయుడు, చిన్నబ్బయ్య, సుందరయ్య, గడుపూడి సుందరయ్య, రమణయ్య తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, అమ్మవారిపాలెం టిడిపి నాయకులు గిరినాయుడు ,మునిబాబు ,సీతారామానాయుడు, రంగయ్య నాయుడు , మండల టీడీపీ నాయకులు తలచీరు.మస్తాన్ బాబు, బొద్దులూరి. మల్లికార్జున్ నాయుడు, సురేష్‌రెడ్డి, పులిపాటి.వెంకటరత్నం నాయుడు, కలిచేటి.ప్రభాకర్ రెడ్డి, ఆదిశేషయ్య, అడపాల సుధాకర్ రెడ్డి, రామకష్ణ, కోడూరు భాస్కర్ రెడ్డి, తిరుపతి నాయుడు,అక్కెంసుధాకర్ రెడ్డి ఉన్నారు.




ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని గోమతి నగర్ లోని నారాయణ సి.బి.యస్.ఇ పాఠశాలలో జిల్లా స్థాయిలోని వివిధ యాజమాన్య పాఠశాలలలో పనిచేస్తున్న 100 మంది ఉపాధ్యాయులకు 2 రోజుల పాటు ఉద్యోగ మార్గదర్శకత్వం (కెరీర్ గైడెన్స్) మీద వత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.యస్.గంగాభవాని ప్రారంభించారు. సోమవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన సమగ్ర శిక్ష,నెల్లూరు ఎ.పి.సి సి.హెచ్.ఉషారాణి, సమగ్ర శిక్ష ఏ.యమ్.ఓ జి సుధీర్ బాబు పాల్గొని మాట్లాడారు. రాక్వెల్ ప్రాఫ్ (సి.ఇ.ఓ,గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్, మెల్ బోర్న్ యూనివర్సిటీ),డాక్టర్ కె.శారద (సీ మాట్, విజయవాడ), అనూష కామిరెడ్డి (సమన్వయకర్త), యస్.వి మంజునాథ్ (రిసోర్స్ పర్సన్), ప్రభుత్వ డైట్, పల్లిపాడు కె.విజయచంద్ర (పాయింటర్) పాల్గొన్నారు.

ఘనంగా 'ఆదిత్య' జూనియర్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : ఆదిత్య జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదిత్య జూనియర్ కళాశాల వార్షికోత్సవం జిఎస్‌ఆర్ ఫంక్షన్ హాలు నెల్లూరులో నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ మంచిగంటి కష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. వారు తమ ఉపన్యాసంలో సామాజిక పరిజ్ఞానం కలిగి ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ఆదిత్య విద్యాసంస్థల కరెస్పాండెంట్ తానిపర్తి వెంకటరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ తానిపర్తి యమునా ప్రియదర్శిని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముం దుకు సాగాల న్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించారని, విద్యార్థుల ఇంతటి విజయానికి కారకులైన అధ్యా పకులకు అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ఎ శ్రీనివాసుల రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్య, అకాడమీ ప్రిన్సిపాల్ దిలీప్, శివ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు



వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

యంగ్ థింకర్స్ మీట్ సమ్మిట్‌కు

నెల్లూరు యువకులు హాజరు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ స్థాపించిన ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ యంగ్ థింకర్స్ మీట్ సమ్మిట్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలో జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నుంచి ముగ్గురు యువకులకు అవకాశం వచ్చింది. వారిలో ఆవెన్యూస్ స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, స్టార్ డెంటల్ అధినేత మారు హరికిషన్ రెడ్డి, గునపాటి సంస్థ సిఇఒ గునపాటి భూపేశ్ రెడ్డి పాల్గొన్నారు. ఎపి మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్‌వి సుబ్రమణ్యం , ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డి , ఐఏఎస్ అధికారి కరణ్ రాజు , కర్నూల్ ఐఐటీ కన్వీనర్ వెంకట కష్ణ, 70 మంది యువతీ యువకులు బందం పాల్గొంది. అమత్ కాల్, బిల్డింగ్ న్యూఇండియా అను అంశాలుపై డిబేట్‌లో చర్చించారు. వారి ఆలోచనలను పంచుకున్నారు.



రాంమాధవ్ తదితరుల నుంచి షీల్డ్ అందుకుంటున్న యువకులు

లోకేష్‌ను కలిసిన వెంగళరావు



ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వారి నివాసంలో కలిశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అధికార పార్టీపై అలుపెరగని పోరాటం చేస్తున్న వెంగళరావును అభినందించిన నారా లోకేష్ రాబోయే రెండు నెలలు చాలా కీలకం అని అధికార పార్టీ అరాచకాలు, అవినీతిపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని వెంగళరావు రాజకీయ భవిష్యత్తుకి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులు, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఎంఎల్ఎ ఆధ్వర్యంలో మాఫియా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కోవూరు నియోజకవర్గ ఎంఎల్ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాఫియా ఉందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మండలంలోని రాముడుపాలెం గ్రామంలో ప్రతీఅడుగు ప్రజల కోసమే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటుతో జరిగే సంక్షేమం గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావేళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, టిడిపి నాయకులు ఉదయ్, గుండాల కృష్ణారెడ్డి, ఈదురు చెన్నయ్య, సింధూర కృష్ణ పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం వాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన కె.శ్రీనివాస రావు - ఎన్ సి లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్థంగా సోమవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా చెంచుగాని పాలెం, కాలేరుగుంట గిరిజనులకు చికెన్ బిర్యాని ప్యాకెట్లు ,పండ్లు పంపిణీ చేశారు. దాతలు కె.శ్రీనివాసరావు - లలిత దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

విఎస్‌యు విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఆటల పోటీలలో కావలి వి.ఎస్.యు. కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు అభినందించారు. క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మణికంఠ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధం



ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన కావలి నియోజకవర్గం అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషి కేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో జనసేన నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డికి పిచ్చి పరాకాష్టకు చేరిందని, భీమిలిలో ఆయన నిర్వహించిన "సిద్ధం" బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు ఫొటోలు ఏర్పాటు చేసి బాక్సింగ్ బ్యాగులు పెట్టి వాటిని బాక్సింగ్ ఆడిస్తూ ఆనందం పొందుతున్నాడని తెలిపారు. ఇలాంటి చర్యలు మంచివి కావన్నారు. రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు జనసేన టిడిపి పార్టీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమల శెట్టి సుధీర్, జనసైనికులు కృష్ణయ్య, బెల్లంకొండ మస్తాన్, బాబు, జానీ, షమీ రాజా, శ్రీను పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష-2'



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలపురం సచివాల పరిధిలోని గుడినరవ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగునని ఎంపిడిఒ ఈశ్వరమ్మ సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అందుబాటులో ఉండాలని అమె కోరారు.

11 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలాపురంలో మద్యం బెల్ట్‌షాప్ నిర్వాహకుడి నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలాపురం గ్రామానికి చెందిన మద్దిశెట్టి వెంకటేశ్వర్లు బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడని సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి వెంకటేశ్వర నుంచి 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలు అమ్మడం చట్టరీత్యా నేరమని ఇళ్ల మద్యం అమ్మేవారు సమాచారం ఇవ్వాలని ఈ విషయం మండల ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.

హరిరెడ్డికి ఘనస్వాగతం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ కేర్‌టేకర్ గుడి హరికుమార్ రెడ్డి చేపట్టిన పల్లెనిద్ర పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 4వ రోజు ప్రజలు హరిరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బయ్యను కలిసి గత మూడు రోజులుగా గుర్తించిన సమస్యలపై అర్జీనీ అందించారు. ఇకనైనా ప్రజలు మేల్కొని వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నేత ఎస్కె ఇంతియాజ్, జనసేన నేతలు మాధవ్‌రెడ్డి, మోహన్, షంషేర్, వెంకీ, జనార్ధన్, అశ్వక్, నాయబ్, కలీల్, వెంకయ్య పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తాం..



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని మంగమూరు, పాత బిట్రగుంట, కొండ బిట్రగుంట గ్రామాలలో వేసిన ప్రతీ పంట పొలాలకు సాగు నీరందిస్తామని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ముంగమూరు, పాత బిట్రగుంట, కొండబిట్రగుంట గ్రామాలలోని రైతులు వేసిన పంటలపై ఆయన మాట్లాడారు. ఆయనతోపాటు వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఆయా గ్రామాల రైతులు, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

'జనంలోకి జనసేన'



ప్రజాశక్తి-కావలి రూరల్ : జనసేన నాయకుడు సిద్ధు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని శ్రీరామపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి స్వామి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, జనసేన రూరల్ నాయకులు లక్ష్మణ్, రామకృష్ణ, జయరాం, సాయి, విజయ్, నాయకులు పాల్గొన్నారు.

జనసేనలోకి భారీ చేరికలు



ప్రజాశక్తి-కావలి : ఆది, సోమవారాల్లో కావలి మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వార్డులు కలిపి ఏర్పాటు చేసిన జనసేన సమావేశాల్లో తాశిఫ్, మాల్యాద్రి, మనోహర్, లాయర్ సిద్ధు ఆధ్వర్యంలో కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో మహిళలు వార్డు యువకులు, పెద్దలు పాల్గొనగా పలువురు జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలోకి అధికారికంగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, టౌన్ అధ్యక్షుడు పోబ్బ సాయి, అళహరి సుధాకర్ మాట్లాడారు. నాయకులు కృష్ణయ్య, నాగార్జున, మస్తాన్, శరణ్, అజయ్, నవీన్, మురళి, ఆలా శ్రీనాథ్, అగస్టిన్, జాని, రాజా పాల్గొన్నారు.

'కరవళ్ల' సేవలు భేష్..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత 20 సంవత్సరాల నుండి పేదలను గుర్తించి పింఛన్లు, దుప్పట్లు, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రతియేటా క్రమం తప్పకుండా అందజేస్తున్న కరవళ్ల వరదారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అమోఘమని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం ఆత్మకూరు పట్టణ పరిధిలోని వెంకయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో 35 మంది వృద్ధులకు నెలకు రూ.100 చొప్పున ఏడాది పాటు రూ.1200 చెప్పనా పింఛన్లు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ చంద్ర వినోద్ రెడ్డి, విశ్రాంత హెచ్ఎంలు శేషారెడ్డి, చెంచురత్నం, కొల్ల కృష్ణ నాయుడు, జెవివి నాయకులు హరికృష్ణ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారమందిస్తాం..

ప్రజాశక్తి బిట్రగుంట : శ్రీ విష్ణుశ్వర శ్రీ రామలింగేశ్వర ఆలయం అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని బొచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ అధినేత బచ్చు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణ ప్రసాద్, సంధ్య దంపతులు పాల్గొని వారు మాట్లాడారు. ఆలయ వ్యవస్థాపకుడు భక్తుల రవిచంద్ర బ్రాహ్మణ అర్చకులకు శాలువాతో సన్మానం చేసి ఆలయంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అర్చకులు వరాహచలం సాయి రామాచార్యులు, పురోహితులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కులు పంపిణీ



ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం.. : మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీల నెరవేర్చ లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ ప్రజాపాలన సాగిస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని వెలుగు కార్యాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ మేకపాటి తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం అమరావతి రాజధాని ఏర్పాటు పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహించుకుంటూ పోయారని, ప్రజలకు చెప్పిన ఏ హామీ నెరవేర్చకుండా జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రజలందరీ ఈ విషయాలన్నింటినీ గమనించి 2019లో ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు జగనన్న తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు, సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ప్రతి వ్యవస్థను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేశారన్నారు. పేదింటి పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకాలు కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి దగ్గర నుండి విదేశీ విద్య వరకు అమలు చేశారని, రైతులు మండల కేంద్రాలకు వచ్చి ఇబ్బందులు పడకుండా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని, ప్రతి ఇంటికి వైద్యం అందించేలా విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను రూపొందించారని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత నాలుగేళ్ల కాలంలో వివిధ ఆర్థిక సంక్షేమ పథకాల కింద అక్కచెల్లెమ్మలకు రూ.150కోట్లను ముఖ్యమంత్రి అందజేసి ఉన్నారని తెలిపారు. ఇలాంటి సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకునేందుకు ప్రచార బాధ్యతను వారే తీసుకోవాలని ఎంఎల్ఎ కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ, ఆర్‌డిఒ కె.మధులత, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ సిహెచ్ ఆదిశేషయ్య, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, షేక్ పర్వీన్, సర్పంచులు మాముడూరు నరసింహులు, సతీష్, చెరుకూరి చిన్న చెంచయ్య, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎపిఎం వెంకమ్మ, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, కౌన్సిలర్లు, మహబూబ్ బాషా, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి ఎనలేనిది.. : ఎంఎల్ఎ నల్లపరెడ్డి



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మహిళా శక్తి ఎనలేనిదని కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట మండలంలోని మహిళ సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా నాలుగు విడతలగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. నాలుగో విడతగా రూ.6394 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 78 లక్షల 94169 మంది ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. మహిళల ఆశీర్వాదంతో 2019లో రాష్ట్రంలో 151స్థానాల్లో ఎంఎల్ఎలుగా 22 పార్లమెంటు స్థానాల్లో గెలిచామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసుల రెడ్డి, ఎపిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ యాదవ్, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీకాంత్ జయలక్ష్మి, కైలాసం శ్రీనివాసులు రెడ్డి, భీమవరపు వెంకట కృష్ణారెడ్డి, గూడూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి గంధ్ల శంకరయ్య, కైలాసం లావణ్య, ఆర్‌డిఓ మధుర, ఎపిఎం రవిశంకర్ రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఒ, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతి : ఎంఎల్ఎ మేకపాటి



మర్రిపాడులో ఆసరా చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థిక ప్రగతిని సాధించారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తమ ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పాలన సాగించిందని, అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తామని చెప్పిచెయ్యక పోవడంతో అనేక గ్రూపుల మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దాదాపుగా 18శాతం మహిళలు పొదుపు ద్వారా వచ్చే సంక్షేమాన్ని పొందలేక పోయారన్నారు. 2019లో పాదయాత్ర సమయంలో జగనన్న మహిళలకు ఇచ్చినమాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ నగదును అందజేశారని, మండలంలోనే నాలుగు విడతల్లో రూ.18కోట్లు వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందజేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 2శాతం మంది మాత్రమే రుణాలు కట్టలేకపోయారని, గతంలో ఇది 18శాతంగా ఉండేదని, జగనన్న మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేయడంతో దేశంలోనే రాష్ట్ర స్వయం సహాయక బృందాలు మొదటి స్థానంలో నిలిచాయన్నారు. ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రిని ప్రజలంతా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని, 175కు 175స్థానాల్లో వైసిపి అభ్యర్థుల విజయం సాధించే ప్రజలే ముందుండి ప్రచారం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీని వాసులు నాయుడు, జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి చిలకపాడు సర్పంచ్ రమాదేవి, ఎపిఎం బుజ్జమ్మ పాల్గొన్నారు.

సాగునీరిచ్చి రైతులను ఆదుకోవాలి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి, జలదంకి, బోగోలు, మండలాల రైతులకు సాగునీరు అందించి వారిని ఆదుకోవాలని ఎపి రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం రెండవపంట కురిసిన వర్షాలు సోమశిల డ్యాములో నీరు సంగం బ్యారేజ్ వద్ద, కనిగిరి రిజర్వాయర్ లోను, నెల్లూరు బ్యారేజ్ వద్ద, మొత్తం 43 టిఎంసిల నీరు వచ్చి చేరిందని, జిల్లాలో 2 లక్షల గొట్టపు బావులు ఉన్నవని, కాని కావలి కాలువ చెరువుల కింద మేజర్లు మైనర్లు కింద వరి పంటకు కానీ ఆరుతడి పంటలకు గానీ నీరు ఇవ్వనందు వల్ల వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని సాగునీటి విషయంలో సరైన ప్రణాళిక లేనందున అందువల్ల ఇప్పుడు కనీసం నిల్వ ఉన్న పైరు కూడా ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కావున తక్షణం చెరువుల కింద ఉన్న మేజర్లు మైనర్లు క్రింద జలదంకి, కావలి, బోగోలు, మండలాల్లో నీరు వదిలి నిల్వ ఉన్న వరి పైరును కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం నాయకులు రావి మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి మాల్యాద్రి, ఎం రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎడి ఎన్ రామిరెడ్డి

ప్రజాశక్తి-జలదంకి : మండలంలో పంటలు వేసుకున్న ప్రతీరైతు తమ పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వింజమూరు ఎడి ఎన్ రామిరెడ్డి అన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకునేందుకు జనవరి 31వ తేదీ ఆఖరు అని అన్నారు. కాబట్టి మండలంలోని ప్రతీరైతు తమ పాసుబుక్ జిరాక్స్ వన్‌బి, ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో తమ పండించబోయే పంటలకు జనవరి 31వ తేదీ లోపల ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని జలదంకి రైతు భరోసా కేంద్రం-1లో మండలంలోని రైతులకు పిలుపునిచ్చారు. పంట నమోదు చేసుకోవడం వల్ల పండించిన ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా సిఎంఆర్‌లకు తమ వడ్లను మిల్లులకు తోలుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి.శైలజ, అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్, మాధవ, మండలంలోని రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిటిసిగా ఉన్నా.. అవమానమే..

- సిసిరోడ్డు నిర్మాణం తరలింపుపై రావెళ్ల ఆవేదన



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర

ప్రజాశక్తి-వరికుంటపాడు : జెడ్‌పిటిసిగా తాను ఉన్నప్పటికీ తన ఊరికి మంజూరైన సిమెంట్ రోడ్లను వేరే ఊరికి మార్చేసి తనను అవమానించారని, ఇలాంటి పరిణామాలు పార్టీకి మంచిది కాదని జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిమెంటు రోడ్ల కోసం తన గ్రామానికి రూ.40 లక్షలు మంజూరు చేశారని, మంజూరైన రోడ్లను మాజీ ఎఎంసి చైర్మన్ అలీఅహ్మద్, ఎంపిడిఒతో మాట్లాడి వేరే గ్రామానికి మార్చారన్నారు. అలాంటప్పుడు జెడ్‌పిటిసిగా తనకు విలువ ఎక్కడ ఉంది అని ఆయన ప్రశ్నించారు. నిలదీసి అడిగితే ఇప్పుడు మీ గ్రామానికి మార్చుకోండి అంటున్నారని, అలా మారిస్తే ఏమైనా బాగుంటుందా ఆలోచించాలన్నారు. వారు కూడా మనకు ఓట్లు వేసిన ప్రజలే కదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల పార్టీ ఏమైపోతుందో ఒకసారి ఆలోచించాలని ఈ విషయం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలియజేశారు. ఇటీవల కాలంలో ఎంపిటిసి లక్ష్మి పొలానికి పట్టాలు పెట్టించుకుంటే ఆమెకు క్యాన్సిల్ చేయించి డబ్బులు తీసుకుని ఇతరులకు పట్టాలు పెట్టించడంతో మనోవేదనకు గురైన ఆమె పార్టీ వీడేందుకు సిద్ధపడుతున్నారన్నారు. ఈ విషయం అంత తేలికగా వదిలి పెట్టేది లేదని ఇన్‌ఛార్జి దృష్టికి తీసుకువెళ్లి నిలదీస్తానన్నారు. 8మంది ఎంపిటిసిలకు సమానంగా నిధులు పంపిణీ చేస్తే వారి ప్రాదేశికాల్లో వారు అభివృద్ధి చేసుకుంటారు కదా అని ప్రశ్నించారు. ఒక జెడ్‌పిటిసిగా తాను ఉన్నప్పటికీ తనకు విషయం తెలియకుండా తనకు మంజూరైన నిధులను పక్కదారి పట్టించడం ఎంత అవమానకరమైన విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అందరు నాయకులు కలిసికట్టుగా ఉన్నారని వరికుంటపాడు మండలంలో మాత్రం ఈ విధమైన చర్యలకు పాల్పడుతూ పార్టీకి అప్రతిష్టపాలు తీసుకురావడం ప్రొటోకాల్‌ను మరిచి నాయకులను అవమాన పరచడం జరుగుతుందన్నారు. వరికుంటపాడు మండల పరిస్థితులు బహిర్గతమయ్యే లోపు సర్దుబాటు చేసుకోకపోతే పార్టీ తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఏ ముఖం పెట్టుకుని వెళ్లి ఎంపిటిసి దగ్గర నాయకుల దగ్గర కార్యకర్తల దగ్గర ఓటేయండి అడగాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నియోజకవర్గ సమన్వయకర్త జోక్యం చేసుకోవాలని ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. జెడ్‌పిటిసికి ఒక ప్రొటోకాల్ ఉంటుందన్న విషయం మండలంలోని అందరు నాయకులు గుర్తించాలని కోరారు. ఆయనవెంట వైస్ ఎంపిపి దేవరబోయిన మధు, గంగవరపు పుల్లయ్య, నాగిరెడ్డి, గుంటుపల్లి నాగభూషణం, మానం మస్తానయ్య, కాలే రమేష్ ఉన్నారు.

టిడిపి నాయకుడు 'చల్లంచర్ల' మృతి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ టిడిపి ఎస్.టి.సెల్ అధ్యక్షులు చలంచర్ల రాజా(57) సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటినుండి నేటి వరకు గిరిజనుల సమస్యలపై పోరాడారు. ఎంతో విశ్వసనీయమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అయన మృతికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వారి భౌతికకాయాన్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించి, పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, వార్డ్ అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వక కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా రైతువిభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పట్టణ రైతు విభాగం అధ్యక్షుడు చిట్టాబత్తిన మాల్యాద్రి, ముఖ్య నాయకులు ఇగుటూరు మాల్యాద్రి, ఆదినారాయణ, పాలకీర్తి మహేష్, దేవరకొండ నరేష్, రాపూరు విష్ణు, మన్సూర్ తదితరులున్నారు.

కావ్య క్రిష్ణారెడ్డి నివాళులు : కావలి పట్టణ టిడిపి ఎస్‌టిసెల్ అధ్యక్షులు చలంచర్ల రాజా మృతదేహానికి కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. చలంచర్ల రాజా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం కావలి పట్టణం 5వ వార్డులోని వారి నివాసానికి చేరుకొని భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జెడ్.పి. బాలికల, ముసునూరు హైస్కూళ్లకు చెందిన 100మంది విద్యార్థులకు లామినేటెడ్ రైటింగ్ పాడ్స్, జామెట్రీ బాక్సులు,పెన్నులు, స్కేలు వంటి విద్యా ఉపకారణాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు తోట వెంకట శేషయ్య మాట్లాడుతూ ప్రతియేటా 10వ తరగతిలో 80శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2 వేల నగదును, ప్రతిభా పురస్కారం తమ సంఘం ద్వారా అందజేశామని తెలిపారు. ఇకపై ఈ సంవత్సరం నుండి 80శాతం మార్కులు సాధించిన వారికీ రూ.3వేలు, 90శాతం శాతం సాధించినవారికి రూ.10వేలు, స్కూలు ఫస్ట్ సాధించిన వారికి రూ.20వేలు చొప్పున ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. 10వ తరగతిలో ప్రతిభా పురస్కారాలు సాధించినవారు ఇంటర్మీడియట్‌కు కూడా అర్హత కలిగి ఉంటారని తోట వెంకట శేషయ్య వెల్లడించారు. సంస్థ సభ్యులు నున్నా సచ్చిదానందం, అళహరి నాగేశ్వరరావు, గరిగల మాలకొండయ్య, పసుపులేటి శ్రీనివాసులు, యాదాల హరిబాబు, కొండవీటి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూ పంపిణీ



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంకల్పం మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అసైన్డ్‌మెంట్ ద్వారా భూ పంపిణీ జరిగే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా, ఆర్‌డిఒ మధులతలతో కలసి ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్లు, వైసిపి రెవెన్యూ సమన్వయ కమిటీ కన్వీనర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి మండలాల వారీగా అర్హత కలిగిన భూమి లేని వారి జాబితాలను తహశీల్దార్లు సిద్ధం చేసిన వాటిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ ఒక్క అనర్హుడికి భూ పంపిణీ జరగకూడదని, అర్హుడు అయితే తప్పనిసరిగా భూ పంపిణీ జరగాలన్నారు. తహశీల్దార్లు తాము సిద్ధం చేసిన జాబితాలను పున:పరిశీలించి మంగళవారం సాయంత్రానికి ఆర్‌డిఒకు అందజేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఆత్మకూరు నియోజకవర్గంలో భూ పంపిణీ చేసే విధంగా చూద్దామన్నారు.

కంపసముద్రంలో 'విజయీభవ యాత్ర'



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం గ్రామంలో సోమవారం నిర్వహించిన విజయీభవ యాత్రలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు అందించిన ప్రతీ సంక్షేమాన్ని వివరించే విధంగా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశారు. తాను పర్యటిస్తున్న ప్రతి పంచాయతీలో ఈ విధంగా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రజలకు అందచేసిన సంక్షేమ పథకాలను ఈ బోర్డుల ద్వారా వివరిస్తామని ఎంఎల్ఎ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద వెంగయ్య, సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితుడికి మూడేళ్లు జైలు

ప్రజాశక్తి-కోవూరు

టింకరింగుకు సంబంధించి రూ.600 ఇవ్వాలని పటాన్ చాన్‌బాషాతో వాగ్వాదం చేసుకున్న కేసులో నిందితుడు షేక్ ఖాదర్ బాషా చాన్ బాషాను గుండెలపై తీవ్రంగా తన్నడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసులో నిందితుడిపై మోపిన నేరం రుజువు కావడంతో ముద్దాయి ఖాదర్ బాషాకు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య తీర్పు వెల్లడించారు. ఈ మేరకు అప్పటి సిఐ రామకృష్ణారెడ్డి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బందాలుగా ఏర్పడి నిందితులైన ఖాదర్‌బాషా, కళ్యాణ్, సుధాకర్లను కోర్టులో హాజరుపరిచారు. మిగతా కళ్యాణ్, సుధాకర్లపై మోపిన నేరం రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషులుగా వదిలేశారు. ప్రాసిక్యూషన్ తరపున కె.రామకృష్ణ వాదించారు.

పత్రిక ప్రకటన

శ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.38/2022

Between

రామాల క్రిష్ణా రెడ్డి - వాది

Vs

మంజుల మాల్యాద్రి - ప్రతివాది

To,
మంజుల మాల్యాద్రి, S/o మాలకొండయ్య,
R/o పరకొండపాడు గ్రామం,
గుడ్లూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.

నోటీసు

పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారు పలుమార్లు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా సమన్లు పంపిన యెడల డిఫెండెంట్ కోర్టు వారి సమన్లను తిరస్కరించడం జరిగినది. డిఫెండెంట్ సదరు అడ్రస్సులోనే కాపురం ఉంటున్నాడు. కనుక శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను తిరస్కరించినందున శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయడమైనది. ప్రతి వాది ఈ క్రింది కనపరచిన **తేది: 02-02-2024** వాయిదా నాడు తమరు హాజరు కావలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పైనెంబరు కేసును పరోక్షంగా తీర్మానించడం జరుగుతున్నది.

వాయిదా తేది: **02-02-2024**

ఇట్లు
వి.నాగరాజు,
న్యాయవాది, గుడ్లూరు.
సెల్: **9908403140, 9010740644.**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 530 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Sk.Parveen - Defendant

Notice

To,
Sk.Parveen,
W/o Sk. Meera Mohiddin, residing at Flat No.3986, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరు వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **12-02-2024**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1123 / 2019

M/s. Punjab National Bank, Kovur Branch, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. **Matte Mohan**
2. **Pydipati Syam Kumar** - Defendants

Notice

To,
D1. Matte Mohan, S/o Venkaiah, residing at D.No.27/7/585, Girijana Colony, Saraswathi Nagar, Opp. Sri Balaji Homes Apartments, NTR Nagar, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **12-02-2024**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

CHANGE OF NAME

I, SYED FARIDA BEGUM (Old Name) Resident of Neel homes Apt. Flat No. 1A, Soma Sekhara Puram, Magunta Layout under bridge, Nellore-524003, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SYED FAREEDA**(New Name) W/o. SYED SHAJAHAN

CHANGE OF NAME

I, SYED JEELANI BEGUM (Old Name) Resident of D.No.Flat No. 301,4th Floor, Putha estate, Sai land mark Apartment, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK JEELANI BEGUM** (New Name) W/o. SHAIK RABBANI

CHANGE OF ENAME

I, **GHEVAR CHAND DARMI BAI** (Old Name) Resident of H.No.13/1/254, Muthurajuvari Street, Nellore -524001, SPSR Nellore dt, AP. Here by declare that I have changed my name as **DARMI BAI** (New Name) W/o. **GHEVAR CHAND JAIN**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1105 / 2019

M/s. Punjab National Bank, Kovur Branch, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. **Gonugunta Visweswara Rao**
2. **Pulim Niranjan Reddy** - Defendants

Notice

To,
D1. Gonugunta Visweswara Rao, S/o Raghavalu, presently residing at D.No.16-2-720, 1st Line, Haranadhapuram, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **09-02-2024**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 797 / 2021

Andhra Pragathi Grameena Bank, Padarupalli Branch, SPSR Nellore District, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Ballari Sudheer Kumar - Defendant

Notice

To,
Ballari Sudheer Kumar
S/o **Mallikarjuna,** residing at D.No.20/1302, Meklence Road, Kotamitta, Nellore City.

పై నెంబరు వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **27-02-2024**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.కె.నస్రీనాహెల్, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **93466 01446**


కమిషనర్‌తో బమాట్లాడుతున్న నాయకులు

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు పట్టణ ప్రజలు దోమల బెడదతో అల్లాడిపోతున్నారని అంతేకాకుండా రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న అధికారుల్లో చలనం లేదని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి పేర్కొన్నారు.నెల్లూరు నగరంలో దోమల నివారణ కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, సి.పి.ఐ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో దోమల వలన ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీజనల్ వ్యాధులు సంభవించి చిన్న పిల్లలు సైతం అనారోగ్యం పాలై ప్రాణాపాయ స్థితిలోకి వెళుతున్నారన్నారు.డెంగీ, మలేరియా లాంటి రోగాలతో మరింతగా బాధలు పడుతున్నా రన్నారు. కార్పొరేషన్ వారు దోమల పొగ నెలకు ఒకసారి కూడా వీధులలో పిచికారి చేయకుండా , దోమల ను లార్వా దశలో అంతంచేయడానికి ఆయిల్ బాల్స్ వేయకుండా , నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దోమల నివారణకు వీలుకాకపోతే ప్రతి ఇంటికీ నెలకు ఒకసారి దోమలను అంతం చేయడానికి వినియోగించే ఎలక్ట్రిక్ దోమల బ్యాట్స్ ఇవ్వాలన్నారు. అనంతరం కమిషనర్‌ను కలసి వినతి పత్రం సమర్పించారు .కమిషనర్ స్పందిస్తూ , వారంరోజులు సమయం ఇవ్వండని మీరు చెప్పిన సమస్య పరిష్కారంకు ప్రయత్నం చేస్తామన్నారు. నగరంలో ఇప్పటికే దోమలపొగకు నూతనంగా 20 యంత్రాలను సిద్ధం చేశామన్నారు.కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు వి.వనజమ్మ, నాయకులు వి.రామరాజు, వాటంబేటి నాగేంద్ర, షేక్.ముక్తియార్, పి.లీలామోహన్, కైలాస్ సతీష్, కె.స్టాలిన్ , ప్రత్యూష్, సుబ్బారాయుడు, రమేష్, సోఫియా, భారతి, రోహిణి, తదితరలు పాల్గొన్నారు.



మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

భారతదేశంలో అత్యున్నత రెండో పురస్కారం అందడం మా అందరికీ పండుగ...ఊహ తెలియని రోజుల నుంచి ఆయన సేవా బావాలు ముందుకు తీసుకెళ్లిన చిరంజీవి యువత దీనిలో భాగస్వాములే.. యంగ్ ఇండియన్ ట్రస్ట్ వారు వారి సేవ గుణాన్ని ముందుకు తీసుకెళ్తూ కేన్సర్ తో బాధపడుతున్న పిల్లవాడికి రూ.25వేలు డొనేట్ చేయడం హర్షినీయం..పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవికి, కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిన సందర్భంగా, చిరంజీవి యువత, కాపురాక్స్ యంగ్ ఇండియన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కేక్ కటింగ్, బాణాసంచా పేల్చి, నెల్లూరు నర్తకి సెంటర్ లో ఘనంగా పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, కేన్సర్‌తో బాధపడుతున్న ఆరిగేళ్ల సూర్యతేజ అనే 3సంవత్సరాల బాబుకు నగదును అతని ట్రీట్మెంట్ కి గాను ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు యేటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిది అరాచక పాలన:టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలిచారని.. గెలిచిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ.. అభివద్ధిని మరిచి ప్యాలెస్‌లోనే కూర్చున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా.. నెల్లూరు నగరం 46,7 డివిజన్లలో ఏసీ సెంటర్, జాపర్ సాహెబ్ తదితర ప్రాంతాల్లో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సోమవారం ఆయన పర్యటించారు. ముందుగా... నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూల వర్షం కురిపిస్తూ...ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లలోని ప్రతీ షాపుకెళ్లి... తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివద్ధిని తెలియజేస్తూ... ఈ ఐదేళ్ల అరాచక పాలనలో చేసిన దౌర్జన్యాలు, దోపిడీలు, అక్రమాలను ప్రజలకి వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ప్రజల్ని అభ్యర్థించారు. ఇందుకు ప్రజలు...ఈ సారి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేని చెబుతుండడంతో నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేము వెళ్లి...ఓటు అడగక ముందే...సార్... ఈసారి వచ్చేది తెలుగుదేశం


ప్రచారం చేస్తున్న మాజీమంత్రి నారాయణ

ప్రభుత్వమేనని ప్రజలే మాకు కొండంత భరోసా ఇస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ డివిజన్‌కెళ్లినా... ప్రజలు, వ్యాపారస్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ఇందుకు కారణం...జగన్మోహన్‌రెడ్డి చేస్తోన్న అరాచక పాలనేనన్నారు. నాయకుడంటే. ...ఒక ప్యాలెస్‌లోనో...ఒక రూమ్‌లోనో కూర్చొని పరిపాలించడం కాదని... సిఎం జగన్‌కి చురకల టించారు. నాయకుడు అనే వాడు ప్రజల మధ్య తిరగాలన్నారు. ఆయన అధికారం కోసం తిరిగాడని...అధికారంలోకి వచ్చాక ప్రజల్ని మరచిపోయి...ప్యాలెస్‌కే పరిమితమై పోయాడని విమర్శించారు. ఎవరో నలుగురు ఇచ్చే సలహాలతో... అరాచక పాలన సాగిస్తూ... ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే జగన్‌కి తెలిసిందన్నారు. టీడీపీ హయాంలో... ఒక్క రూపాయి కూడా పన్నులు పెంచలేదని... ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలపై భారాలు భారాలు మోపుతూనే ఉందన్నారు. అసలు ఏ రాష్ట్రంలో కూడా చెత్తకి పన్ను లేదని...కానీ మన రాష్ట్రంలో చెత్తకి కూడా పన్ను వేసే ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నానని ఎద్దేవా చేశారు. ఇలా...నిరుపేదలపై అనేక భారాలు మోపిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నాయకుడనే వాడు..ప్రజల క్షేమాన్ని కోరుకోవాలని తెలిపారు. కేవలం జగన్మోహన్‌రెడ్డికి అనుభవం లేకనే ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. ఇదే విధంగా కొనసాగితే...మన పిల్లల భవిష్యత్ శూన్యమన్నారు. చివరికి మన రాష్ట్రం మరో శ్రీలంక అయి పోతుందన్నారు. పరిశ్రమలు వస్తేనే...రాష్ట్రం కానీ...సిటీ కానీ... గ్రామం కానీ... డెవలప్ మెంట్ అవుతాయన్నారు. చైనా, జపాన్ ఇలా తదితర దేశాలు...పరిశ్రమల వల్లే...ఎంతో అభివద్ధి చెందాయన్నారు. ఈ ముఖ్యమంత్రి అలాంటి ఆలోచన చేసిన దాఖలాలే లేవన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని... ప్రజలకి సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ జెడ్‌పిటిసి విజేత రెడ్డి, టీడీపీ నేత రంగ మయూర్ రెడ్డి, 46వ డివిజన్ అధ్యక్షుడు కోకు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దశరథ రామిరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జ్ మణికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేసిన సిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్ర త్యూష రాణి అధ్యక్షతన, ఎపిఎం ముసు నూరు శైలజ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కితాబు ఇచ్చారు. వైఎస్ఆర్ ఆసరా 4వ విడత నగదు జమ


మాట్లాడుతున్న మంత్రి కాకాణి


ఇచ్చిన హామీలను సంపూర్ణంగా సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. జిల్లాలో నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్లు ఆసరా కింద అందించినట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు.సోమవారం తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను, సైడ్ కాలువలను నిర్మించామని తెలిపారు. తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివద్ధికి ఎల్లవేళలా కషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, ఏపీ డైరీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఎంపీపీ ఉప్పల శంకరయ్య గౌడ్, తలమంచి సురేంద్ర బాబు, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి, జెడ్‌పిటిసి శేషమ్మ, తహశీల్దార్ లావణ్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, మండల స్థాయి అధికారులు వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు నగరంలోని ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగుల 2024 డైరీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం ఎంపి ఆదాల కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సంబంధించిన 2024 సంవత్సరం నూతన డైరీని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, నాయకులు అంకయ్య, వైసీపీ నాయకులు మద్దాల శ్రీధర్, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-ముత్తుకూరు:సమస్యలు పరిష్కరించాలని మండలంలోని పంటపాలెం, నారికేళ్లపల్లి, ఈపూరు, దొరువులపాలెం గ్రామస్తులు ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలోని పంటపాలెం, నారికేళ్లపల్లి, ఈపూరు, దొరువులపాలెం, పంచాయతీలకు దగ్గరగా ఉన్న పామాయిల్ శ్రమల కాలుష్యం మూలంగా కేన్సర్, చర్మవ్యాధులు, కంటి చూపు మందగించడం, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి ఇబ్బందులు ఎదుర్కొంటు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందున ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి గతంలోనాన్ ఫిషర్ మ్యాన్ ప్యాకేజీ ప్రతి కుటుంబానికీ రూ.43,050 ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పుడు 25 వేల రూపాయలు మాత్రమే చెల్లించి మిగతా 18,050 రూపాయల,బ్యాలెన్స్ ఇవ్వలేదన్నారు. వాటిని వెంటనే పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా పామాయిల్ కాలుష్యానికి గురైనటువంటి వారికి ప్రతి కుటుంబానికీ 25 కేజీల బియ్యం, 3000 రూపాయలు నగదు చెల్లించాలని సిఎస్ ఆర్ నిధుల ద్వారా వెంటనే పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. గతంలో 2017 సంవత్సరంలో జరిగిన చర్చల్లో అధికారులు రాతపూర్వకంగా రాసించిన అగ్రిమెంట్ ప్రకారం ఆనాడు ఇస్తానన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి కాలుష్య కోరల్లో చిక్కుకున్న పై పంచాయతీ ప్రజలను ఆదుకోవాలన్నారు. అధికారంలోని వైఎస్ఆర్ ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీలు రాబోవు ఎన్నికల్లో ప్రజల ఓట్లు మీకు కావాలంటే ప్రత్యేక ప్యాకేజీ ద్వారా కుటుంబానికి 25 కేజీల బియ్యం, మూడు వేల రూపాయలు నగదు పెండింగ్లో ఉన్న నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజీ బ్యాలెన్స్ 18050 రూపాయలు తక్షణమే మంజూరుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం పంటపాలెం శాఖ కార్యదర్శి దుంపల ఏడుకొండలు, మహిళా సంఘం మండల కార్యదర్శి మన్నే పద్మమ్మ, పార్వతమ్మ, శంకరమ్మ, మస్తానమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

జనసేన చెప్పిందే జరిగింది..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ :రెండేళ్ల నుంచి నెల్లూరు నగరం సీటు- ప్రస్తుత ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కు లేదని తాము చెబుతున్నామని, అదే నిజమైందని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు అన్నారు. సోమవారం 42వ డివిజన్ పరిధిలోని ఖుద్దూస్ నగర్ ఆర్చ్ నుంచి జనం కోసం జనసేన, భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు నగర జనసేన ప్రధాన కార్యదర్శి కంతర్, 42వ డివిజన్ తెలుగుదేశం నాయకులు జాఫర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికీ వెళ్లిన సుజయ్ బాబు.. ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్‌ను నరసరావుపేటకు పంపించారని, అయితే నెల్లూరు నగరం తరపున వైసీపీ అభ్యర్థిగా ఎవరు పోటీచేస్తారో తేల్చుకోలేని పరిస్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ప్రభుత్వానికి పలు చోట్ల అభ్యర్థులు దొరకక మల్లగుల్లాలు పడుతుందని దుయ్యబట్టారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మళ్లి మాయమాటలు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలెవరూ వీటిని నమ్మి మోసపోవద్దన్నారు. ఎనిమిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, అమీర్ జాన్, శినివారపు అజయ్ బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.